మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌టౌన్, డిసెంబర్ 30 : మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలోని 165 మంది లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో అనీల్‌కుమార్, అర్బన్ తాసీల్దార్ రాధాకృష్ణ, కౌన్సిలర్ లతశ్రీ, నాయకులు సిరాజ్‌ఖాద్రీ, సురేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సీజే బెనహర్, లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబర్ 30 : ప్రజాసంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు బీకేరెడ్డి కాలనీ, 29వ వార్డు మదీనమసీదు ప్రాంతాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతిఇంటికీ దరఖాస్తులు అందజేయాలని, రద్దీ లేకుండా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఆల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కలెక్టర్ జి.రవినాయక్, ఆర్డీవో అనీల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, కౌన్సిలర్లు ఆనంద్‌కుమార్‌గౌడ్, మోయిన్‌అలీ, కౌన్సిలర్లు, ఆల్‌ఫైజ్ వెల్ఫేర్ అధ్యక్ష, కార్యదర్శులు జహంగీర్‌బాబా, మహ్మద్‌యాకుబ్, మహమూద్ పాల్గొన్నారు.


మహబూబ్‌నగర్ టౌన్ : 29వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

వీసీకి హాజరైన కలెక్టర్ రవినాయక్

మిల్లింగ్ సామర్థ్యం తనిఖీ చేయాలి

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మహబూబ్‌నగర్, డిసెంబర్ 30 : రైస్‌మిల్లుల వారీగా మిల్లింగ్ సామర్థ్యాన్ని పరిగణలోకి తీసుకొని తనిఖీ చేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి వీసీ ద్వారా కలెక్టర్ రవినాయక్‌తో మాట్లాడారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు రైస్ మిల్లర్లు (కష్టం మిల్లింగ్ రైస్) సీఎంఆర్ సమర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో సీఎంఆర్ రైస్ ఉండకుండా చూడాలన్నారు. వానకాలం, యాసంగికి సంబంధించి రైస్‌మిల్లర్లకు కేటాయించిన సీఎంఆర్‌ను పరిశీలించాలని తెలిపారు. గోదాంలలో ధాన్యం నిల్వకు సౌకర్యాలు, వేగన్లు, హమాలీల సమస్యలు ఉంటే నివేదికను సమర్పించాలన్నారు. వీసీలో పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి, కమిషనర్ డీఎస్ చౌహాన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, పౌరసఫరాల శాఖ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, డీఎస్‌వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు ఫారాల కొరత లేదు

- కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 30 : ఆరు గ్యారెంటీల కోసం ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల కొరత లేదని కలెక్టర్ జి.రవినాయక్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. అడిగిన వారందరికీ దరఖాస్తు ఫారాలు సంబంధిత అధికారుల వద్ద అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు జిరాక్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని, అధికారులను సంప్రదించిన వెంటనే దరఖాస్తు ఫారాలు అందించడం జరుగుతుందన్నారు.

తెల్ల కాగితాలపై దరఖాస్తు చేసుకోవచ్చు

భూత్పూర్, డిసెంబర్ 30 : ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనకు తెల్ల కాగితాలపై దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ రవినాయక్ తెలిపారు. శనివారం మండలంలోని హస్సాన్‌పూర్ గ్రామంలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి అన్ని కౌంటర్లను పరిశీలించారు. ప్రత్యేక కౌంటర్‌లో ఆరు గ్యారెంటీలకు సంబంధించినవి కాని సమస్యలను తెల్లకాగితంపై దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా మండలంలోని పాతమొల్గరలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పాల్గొన్ని అధికారులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మద్దిగట్లలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి దరఖాస్తులను తీసుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సాయిబాబ, తాసీల్దార్ రాజు, ఎంపీడీవో మున్ని, సర్పంచులు ప్రియాంకరెడ్డి, రాములమ్మ, శేఖర్ పాల్గొన్నారు.

డబ్బులు విడుదల చేయాలి

మక్తల్, డిసెంబర్ 30 : చౌకధర దుకాణాల డీలర్లకు సకాలంలో ప్రతి నెలా కమీషన్ డబ్బులు విడుదల చేయాలని శనివారం హైదరాబాద్‌లోని సివిల్ సప్లయ్ కార్యాలయంలో కార్పొరేషన్ కమిషనర్ డీఎస్ చౌహాన్‌కు జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 298 మంది రేషన్ డీలర్లు పనిచేస్తున్నారని, ప్రతి నెలా కమీషన్ డబ్బులు ఇవ్వడం లేదన్నారు. వెంటనే డబ్బులు మంజూరు చేసేలా చూడాలని కోరారు.

ప్రజలకు ఇబ్బందులు రానీయొద్దు

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాగనూరు : అడవి సత్యారంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాగనూరు, డిసెంబర్ 30 : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల ప్రక్రియలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. శనివారం అడవిసత్యారంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దరఖాస్తు ఫారాలు అందరికీ అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, స్పెషల్ ఆఫీసర్ కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, డిసెంబర్ 30 : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని బిజ్వారంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ గవినోళ్ల సావిత్రమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపడుతున్నదన్నారు. జీవో 69 ద్వారా ఊట్కూర్ మండలానికి సాగు నీరందిచేందుకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం పశువైద్యశాల భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. అవుసలోనిపల్లి, పెద్దజట్రం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ వనజా, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, జెడ్పీటీసీ అశోక్‌కుమార్ గౌడ్, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, ఎంపీడీవో రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో..

మక్తల్, డిసెంబర్ 30 : గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోధనా పరమైన అంశాలను విద్యార్థినులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయమై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం విద్యార్థులను పాఠ్యాంశంలోని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.

రేషన్ కార్డు లేకున్నా ఆరు గ్యారెంటీలు

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

పొన్నకల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 30 : రేషన్ కార్డు లేనివారు కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చు అని దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్‌రెడ్డి సూచించారు. శనివారం అడ్డాకుల మండలంలోని రాచాల, పొన్నకల్, మూసాపేట మండలం వేములలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలకు ఆయన హాజరయ్యారు. పోన్నకల్‌లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణయ్య, మాజీ జెడ్పీటీసీ బాలనర్సింహులు, నాగిరెడ్డి, తోట శ్రీహరి, కొండా జగదీశ్వర్, సర్పంచులు తిరుపతయ్య, కల్పన, అరుణ, ఎంపీటీసీలు సత్యనారాయణ, నర్సింహులు, హేమవర్ధన్‌రెడ్డి, రంజిత్, లలీతమ్మ, భీమన్నయాదవ్, విజయ్‌మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే వెంచర్లు ఏర్పాటు చేయాలి

నారాయణపేట, డిసెంబర్ 30 : నిబంధనలకు అనుగుణంగా వెంచర్లు ఏర్పాటు చేయాలని, లేదంటే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ హెచ్చరించారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసుకున్న వెంచర్లను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేఅవుట్లు ఏర్పాటు చేసుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే సమాచారం ఇవ్వండి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

బాలానగర్, డిసెంబర్ 30 : మండలంలోని ఆయా గ్రామాలలో ఇసుకను అక్రమంగా తరలిస్తే తనకు సమాచారం ఇవ్వాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో హిల్ పార్కు హోటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని మాచారం తండాలో వాగులో ఇసుకను ఫిల్టర్ చేసి తరలిస్తున్నారనే సమాచారం ఉందన్నారు. అనంతరం తాసీల్దార్ శ్రీనివాసులతో ఫోన్‌లో మాట్లాడుతూ మీరు ఏం చేస్తున్నారని, మండలంలోని ఇసుకను అక్రమంగా తరలిస్తుంటే పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఏ ప్రాంతంలోనైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే వాటి పోటోలు తీసి తనకు వాట్సాప్ చేయాలని, అదేవిధంగా రెవెన్యూ, పోలీసు అధికారులకు కూడా సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శంకర్‌నాయక్, తిరుపతి, వెంకట్ నాయక్, వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

నర్వ, డిసెంబర్ 30 : బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీకి కార్యకర్తలు ఎంతో కీలకమని, ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, వాటిపై ప్రశ్నిస్తూ ప్రజలకు మేలు చేసేలా చూడాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ జయరాములు, జెడ్పీటీసీ జ్యోతి కిరణ్, ప్రకాశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వీణావతి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

నవాబ్‌పేట, డిసెంబర్ 30 : మండలంలోని లోకిరేవు గ్రామానికి చెందిన చింతకింది వెంకటయ్యగౌడ్(36) అనే వ్యక్తి ఇటీవల అదృశ్యంకాగా కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ సురేశ్‌బాబు తెలిపారు. ఆయన కథనం మేరకు వెంకటయ్య గౌడ్ కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా తిరిగేవాడని, రెండు నెలల కిందట ఆయన గ్రామం నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేడని పేర్కొన్నారు. అతడి భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఆయన తెలిపారు.

అర్హులకు సదరం సర్టిఫికెట్లు అందించాలి

నారాయణపేట, డిసెంబర్ 30 : అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. శనివారం జిల్లా దవాఖానలోని సదరం సర్టిఫికెట్ల పరీక్షా కేంద్రాన్ని తనఖీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎంవో పావని, డాక్టర్, డీపీఎం పాల్గొన్నారు.

36 కేసుల పరిష్కారం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, డిసెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్‌లో యూనియన్ బ్యాంక్ ఇండియాకు సంబంధించిన 788 కేసులు రుణ పరిష్కారం కోసం రాగా, 36 కేసులను పరస్పర అంగీకారంతో రాజీ కుదుర్చినట్లు బ్యాంక్ రీజినల్ హెడ్ సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సీనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి, అడిషనల్ సెషన్స్ పద్మ, బ్యాంక్ చీఫ్ మేనేజర్లు ఉత్తమ్, ఈశ్వరనాయక్ తదితరులు పాల్గొన్నారు.

వందపడకల దవాఖానపై ఆరోపణలు చేయడం సరికాదు

- దవాఖానలో వసతులు కల్పిస్తే స్వాగతిస్తాం
- జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య

జడ్చర్లటౌన్, డిసెంబర్ 30 : జడ్చర్లలో నూతనంగా నిర్మించిన వందపడకల దవాఖాన గురించి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణలు చేయడం సరికాదని జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య అన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్చర్ల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సొంత డబ్బులతో స్థలాన్ని కొనుగోలు చేసి వందపడకల దవాఖానను నిర్మింపజేయించారన్నారు. జడ్చర్లలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వందపడకల ఆసుపత్రిని మంజూరు చేయించి కొత్త భవనాన్ని నిర్మించి అప్పటి వైద్యశాఖ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభించమన్నారు. జడ్చర్ల నియోజకవర్గ ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. నియోజకవర్గంలోని బాలానగర్‌లో 30 పడకల దవాఖానను ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా పెద్దఆదిరాల, ఉర్కొండపేట గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, మండలంలో 14 సబ్‌సెంటర్లను మంజూరు చేయించారని చెప్పారు. వాస్తవాలను తెలుసుకోకుండా ఎమ్మెల్యే ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రభుత్వం నుంచి వందపడకల దవాఖానలో అవసరమైన డాక్టర్లు, సిబ్బంది, వసతులను కల్పిస్తే స్వాగతిస్తామని చెప్పారు. సమావేశంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్‌చందర్, మున్సిపల్ కౌన్సిలర్లు సతీశ్, నందకిశోర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు రామ్మోహన్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మహ్మదాబాద్, డిసెంబర్ 30 : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై సురేశ్ శనివారం తెలిపారు. దామరగిద్ద మండలం విఠలాపూర్‌కు చెందిన గూడెపు రాములు(64) ఈనెల 24వ తేదీన గండీడ్ మండలం కొండపూర్‌లో తన అక్కను చూసి తిరిగి వెళ్తున్న క్రమంలో కప్లాపూర్ సమీపంలో బైక్ అదుపుతప్పి కింద తలకు బలమైన గాయాలు కాగా, మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తీసుకెళ్లాలని సూచించారు. గాంధీలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

అదుపు తప్పి కారు బోల్తా

దేవరకద్రరూరల్(చిన్నచింతకుంట), డిసెంబర్ 30 : వేగంగా వెళ్తూ అదుపు తప్పి కారు బోల్తా పడి ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలైన ఘటన చిన్నచింతకుంట మండలంలో శనివారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు మండలంలోని నెల్లికొండి గ్రామానికి చెందిన రవీందర్‌రెడ్డి, వెంకటేశ్, సునిల్ ముగ్గురు కలిసి నెల్లికొండి సర్పంచ్ కారులో మధ్యాహ్నం నెల్లికొండి నుంచి చిన్నచింతకుంట మండల కేంద్రానికి వస్తున్నారు. కాగా, చిన్నవడ్డెమాన్ సమీపంలోని మన్నెవాగు బ్రిడ్జి వద్ద కారు అదుపుతప్పి బ్రిడ్జిపై నుంచి కిందకు పడిపోయింది. దీంతో కారులో ఉన్న వెంకటేశ్, రవీందర్‌రెడ్డిలకు తీవ్ర గాయాలుకాగా స్థానికులు వారిని జిల్లా కేంద్రానికి తరలించారు. జిల్లా కేంద్రంలో చికిత్స పొందుతున్న బాధితలను ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దవాఖానలో పరామర్శించారు.

భార్యభర్తలపై దాడి : కేసు నమోదు

మహ్మదాబాద్, డిసెంబర్ 30 : భార్యభర్తలపై దాడిచేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్ శనివారం తెలిపారు. గండీడ్ మండలంలోని పంచాంగల్ తండాకు చెందిన లావూడియా సరోజ, భర్త పెంట్యానాయక్‌లపై కోస్గి మండలం పోలేపల్లితండాకు చెందిన వెంకట్, కామ్య దాడి చేయగా, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దరఖాస్తుల కొరత లేకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ మోహన్‌రావు

నవాబ్‌పేట, డిసెంబర్ 30 : ప్రజాపాలన గ్రా మ సభల్లో దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని యన్మన్‌గండ్ల, కొల్లూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దరఖాస్తు దాఖలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల ఆవరణలో ఏర్పాటు చేసిన కౌంటర్లు, దరఖాస్తు ఫారాలను పరిశీలించారు. అనంతరం దరఖాస్తుదారులతో మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలు ఎక్కడ కూడా కొరత లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో దరఖాస్తు చేసుకోలేని వారు జనవరి 6వ తేదీ వరకు ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసే ప్రత్యేక కౌంటర్లో పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీలత, ఏవో కృష్ణకిశోర్, ఎంపీవో భద్రునాయక్, సర్పంచులు జయమ్మహన్మంతు, సౌజన్య, లక్ష్మమ్మ, కావలి సత్యం పాల్గొన్నారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, డిసెంబర్ 30 : పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కా ర్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందు రా కుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ మోహన్‌రావు అన్నారు. శనివారం మండలంలో కుత్నేపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తులను ఆయన పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే పథకాలను పొందేందుకు అర్హులైన పేదలందరూ దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీదేవి అ న్నారు. శనివారం మండలంలోని దోండ్లపల్లి, కుత్నేపల్లి, మల్లేపల్లి, మోత్కులకుంట తండాలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. కా ర్యక్రమంలో తాసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, డీటీ భరత్‌కుమార్, ఆర్ఐ ఖదీర్, డీటీ భరత్‌కుమా ర్, ఎంపీవో వెంకట్రాములు, ఏవో నరేందర్, సర్పంచులు సేవ్యానాయక్, రవినాయక్, లక్ష్మి, శ్యామ్‌బాయి పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, డిసెంబర్ 30 : ఆరు గ్యారెంటీల దరఖాస్తు ఫారాలకు కొరత లేదని, ప్రజలకు ఇ బ్బందులకు గురిచేయొద్దని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని రాకొండలో నిర్వహిస్తున్న అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించా రు. మండలంలోని పెద్దచింతకుంట, జిన్నారం, పుసాల్‌పాడ్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్ర మం కొనసాగింది. కార్యక్రమంలో నోడల్ అధికారి రాణప్రతాప్ సింగ్, తాసీల్దార్ సునీత, ఎం పీడీవో శ్రీనివాసులు, డీటీ లతారెడ్డి, ఎంపీవో పావని, ఉన్నారు.

ధన్వాడలో..

మండలంలో గున్ముక్ల, కొండాపూర్, హన్మన్‌పల్లి, రామకిష్టయ్యపల్లి, మందిపల్లి గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సుదర్శన్, తాసీల్దార్ సింధూజ, ఎంపీడీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, డిసెంబర్ 30 : ప్రజాపాలన కా ర్యక్రమంలో దరఖాస్తు ఫారాలను అందరికీ అందేలా చూడాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని ముస్తాపేటలో ప్రజాపాలన గ్రామసభను తనిఖీ చేశారు. కార్యక్రమంలో పీడీ వేణుగోపాల్, సర్పంచ్ లాలప్ప, ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో ఉదయ్ ఉన్నారు.

మక్తల్‌లో..

మక్తల్ టౌన్/మక్తల్ అర్బన్, డిసెంబర్ 30 : మండలంలోని రుద్రసముద్రం, భూత్పూర్, టేకులపల్లి, నర్సిరెడ్డిపల్లి, మద్వార్, చిట్యాల గ్రా మాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించిన ట్లు ప్రత్యేకాధికారి జాన్ సుధాకర్ పేర్కొన్నారు. శనివారం మండలంలో 2,286 దరఖాస్తులు వచ్చాయన్నారు. పట్టణంలోని 5, 6, 8, 9, 10 వ వార్డుల్లో ప్రజాపాలన దరఖాస్తులను కమిషనర్ బలరాంనాయక్ స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సద్గుణ, తాసీల్దార్ సువర్ణరాజ్, మిథున్ చక్రవర్తి పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, డిసెంబర్ 30 : మండల కేంద్రంతోపా టు ఆలంపల్లి, ఖాన్‌దొడ్డి తదితర గ్రామాల్లో శనివారం అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో యశోదమ్మ, తాసీల్దార్ దయాకర్‌రెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ వాసుదేవ్‌రావు, ఎంపీవో రామన్న, ఏవో సుదర్శన్‌గౌడ్ పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, డిసెంబర్ 30 : ఆరు గ్యారెంటీ పథకాల కోసం అర్హులందరూ గ్రామ సభల్లో ద రఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కృష్ణారావు, ఎలక్ట్రికల్ ఏసీ సూపరింటెండెంట్ ఆఫీసర్ శ్రీ రామ్మూర్తి సూచించారు. మండలంలోని గుం డేడ్‌లో శనివారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు.

నవాబ్‌పేట : కొల్లూరులో అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

దేవరకద్రలో..

దేవరకద్ర, డిసెంబర్ 30 : అర్హులైన వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శ్రీనివాసులు సూచించారు. శనివారం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని మం డలంలోని చౌదర్‌పల్లి, హజిలాపూర్, వెంకటయ్యపల్లి, గదెగూడ్డెం గ్రామాల్లో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు.

జడ్చర్లలో..

జడ్చర్ల/జడ్చర్లటౌన్, డిసెంబర్ 30 : ప్రభు త్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం జడ్చర్ల మున్సి